
# ఒక పౌర్ణమిరాత్రి



ద్విభాష్యం సూరీడు

ఆ నాడు పౌర్ణమి.

అది రాత్రి పదిగంటల సమయం.

తెల్లని గ్లాస్కో దుస్తులలోవున్న నేను అప్రయత్నంగా ఆ మేడ మెట్లు ఎక్కుతున్నాను. ఆ వ్యక్తి నా ముందర నడుస్తూ నాకు దారి చూపిస్తున్నాడు. నా మనసు విపరీతంగా కలవరపడుతోంది. అడుగులు భారంగా పడుతున్నాయి. ఈ పనినుండి నన్ను తప్పిద్దామని విశ్వప్రయత్నం చేసి ఓడిపోయిన నా అంతరాత్మ ఏడుస్తోంది. దాని ఏడుపు వినిపించుకునే స్థితిలో లేను నేను. మనసులో ఎక్కడో మూల మూల దాగివున్న ఆ కోరిక—ఇంతయి, ఇంతింతయి, ఆ పనిని చేయమని పురిగొల్పింది. దాని ప్రేరేపణకు దాసుణ్ణయిపోయాను. మిన్ను ముట్టే సుఖమేదో అనుభవిద్దామని, ఆ మేడ మెట్లు ఎక్కుతున్నాను.

నా ఎదుట ఒక గుమ్మంవద్ద ఆగేడు ఆ వ్యక్తి. అతని వెనక నేనూ ఆగేను. కొద్ది క్షణాలలోనే తలుపు రెండూ తెరుచుకున్నాయి. నావద్ద సెలవు తీసుకుని, మెట్లు దిగి వెళ్ళిపోయాడు ఆ వ్యక్తి. ఎదురుగానున్న సన్నటి తెరను తొలగిస్తూ, సందేహంగా ఆ గదిలో అడుగు పెట్టాను. తెలిసీ తెలియని మంచి పరిమళమేదో నాకు ఆహ్వానం పలికింది. ఎదురుగా ఎవ్వరూ లేరు. ఖరీదైన సోఫా సెట్టు మాత్రం ఖాళీగా కనిపించింది. ఏమి చెయ్యాలో తోచక అలాగే నిలబడ్డాను.

ఒక్క నిముషం నిశ్శబ్దంగా గడిచిన తర్వాత, నడి వయస్సు మళ్ళిన వనిత ఒకతె ప్రక్క గదిలోనుంచి వచ్చింది. చేతిలోవున్న చెక్క పొడిసీసా సెంటర్ టేబిల్ మీద ఉంచుతూ, 'కూర్చోండి బాబూ! వెన్నలాటి మీ మనసు గురించీ, వెన్నెలలాటి మీ అందం గురించి ఆ సుందరం చెప్పాడు. మీలాటి కళారాధకులు ఎవ్వరో గాని మా గుమ్మాలు తొక్కరు. మీ అభిరుచికి సరిపోయేలాగ ఏర్పాట్లన్నీ చేశాము. పాప ముస్తాబవుతోంది. ఇప్పుడే వచ్చేస్తుంది' అని చెప్పి, అంతర్ధానమయింది.

నా హృదయభారం సగం తగ్గినట్లయింది. 'ఆమె మాటల్లో ఎంత ఆత్మీయత ఉట్టిపడుతోంది?! ఈ లాలనకోసమే ఇటువంటి చల్లని మాటలకోసమేనా నేనింతదూరం వచ్చాను?' అనుకుంటూ ఆ సోఫాలో కూలబడ్డాను. ఫోమ్ రబ్బర్ మెత్తదనంలో మునిగిపోయాను.

నా ప్రయత్నమేమీ లేకుండానే, ఒక్కసారిగా నా 'జానకి' గుర్తుకు వచ్చింది. లేత గులాబి రంగులో, నున్నగా మెరుస్తూ, నా ఎదురుగానున్న గోడపై, అందమైన ఆమె రూపం, అమాయకమైన నా సావిత్రి పదనాలూ కనిపించాయి. నా వంటినిండా

చెమటలు పోశాయి; భయం భయంగా నా ముఖాన్ని మరో వైపు త్రిప్పుకున్నాను. గుండెలపై కుడిచేతితో రాసుకుంటూ మరో నిముషానికల్లా ధైర్యం కూడగట్టుకున్నాను. అంతవరకూ వచ్చాక, అన్నిమెట్లు ఎక్కాక, నేను పిరికిపందలా ప్రవర్తించకూడదు! చేయదలచుకున్న తప్పు, జీవితానికంతకూ ఒక్కసారి, ఒకే ఒక్కసారి మొట్టమొదటి సారిగా చేసేసి, ఆ పాడు కోరికను నా హృదయకుహరంలోనుంచి శాశ్వతంగా పారద్రోలాలి! ఆ కొద్ది క్షణాలలో, నేననుభవించే కళాత్మకమైన అనుభూతులన్నింటినీ చిరస్మరణీయంగా నా మనసులో ముద్రవేసి ఉంచుకోవాలి! అంత రాత్రివేళ గ్లాస్కో బట్టలు కట్టి, ఇంటి బయట కాలు పెట్టినప్పుడే, ఖరీదయిన కిళ్ళీని నా నోట నొక్కినప్పుడే—నాకు తెలుసు—నా వ్యక్తిత్వం హతమార్చబడిందని. అంతవరకూ వచ్చాక, అన్ని మెట్లు ఎక్కాక, ఆ ఫోమ్ రబ్బర్ సోఫాలో కూలబడ్డాక, ఇంక ఆ విషయం వర్ణించడం అనవసరం!!

తెర వెనుకనున్న తలుపులు తెరుచుకున్న శబ్దం గుర్తుచేసింది నేనెక్కడున్నానని. అప్రయత్నంగా అటువైపు చూశాను విలువైన సిల్కు తెర వెనుక ఒక చక్కని

# ఒక పౌర్ణమి రాత్రి

మోహనాంగి రూపం కనిపించి, ఆ గదిలోకి నన్ను రమ్మని ఆహ్వానించి, అంతర్ధానమయింది మరోసారి నాకు నేనే ధైర్యం పలుకుని, ఒక్క నిట్టూర్పు విడిచి, సోఫాలోనుంచి లేచి, మౌనంగా అటు వైపు నడిచాను. మెల్లిగా గొంతు సవరించుకుని, తెర తొలగిస్తూ ఆ గదిలో అడుగు పెట్టాను. నా వెనుక తలుపు దానంతటదే మూసుకుంది. ముదర నీలిరంగు కాంతి గదినంతా ఆవరించి వుంది. గదిలోని వస్తువులన్నీ మసక మసకగా కనిపిస్తున్నాయి. విశాలమయిన ఆ గది మధ్య అత్యాధునికమైన రెండు మంచాలపైన పరిశుభ్రమైన పరుపులు రెండు ప్రక్క ప్రక్కగా పరచబడి వున్నాయి మృదువైన విరని తివాచీ పాదాల క్రింద గిలిగింతలు పెడుతోంది. నీలిరంగులో ముచ్చటగా మెరుస్తున్న గోడలపై శృంగారరస ప్రధానమైన రంగు రంగుల చిత్రాలు అక్కడక్కడ కనిపిస్తున్నాయి. నా ఎదట ఎడమవైపు మూలగా, మనిషంత ఎత్తునగల ఖరీదైన నిలువుటద్దం, దాని ముందర అత్తరులు సెంటు సీసాలూ కళ కళ లాడుతూ కన్నులపండుగ చేస్తున్నాయి. మరో మూల ఆ గోడవార ప్రాన్ రంగు సోఫా ఒకటి సొంపుగా కనిపిస్తోంది. ఎయిర్‌కండిషన్ ప్రభావంవల్ల గది అంతా చల్లగా వుంది తెరలు తెరలుగా వస్తున్న యూడీకొలోన్ వాసనలు ఘ్రాణేంద్రియాన్ని సత్కరిస్తున్నాయి. నా కుడి చేతివైపు ఒక చక్కని నైలాన్ తెర, ఈ గోడనుండి ఆ గోడ వరకూ విస్తరించుకుని మనిషంత ఎత్తున వ్రేలాడుతోంది ఆ తెర వెనుక తూర్పువైపున వున్న గోడకు విశాలమైన కిటికీ, దానికి అమర్చబడిన రంగు రంగుల తలుపులు, రమ్యంగా కనిపిస్తున్నాయి గదిలోకి తొంగిచూచే చందమామ కాంతి కిరణాలు ఆ అద్దాల తలుపుల ద్వారా అరడుగులమేర—నైలాన్ తెర వరకూ, భూమిమీద రంగు రంగుల ముగ్గులు పెడుతున్నాయి. ఎప్పుడో నే రాసిన కథలూ ఎక్కడో నే విన్న గాథలు సినిమా రీళ్ళలా నా మనసులో మెదిలాయి.

అంతవరకూ రోదించిన నా అంతరాత్మ అలసిపోయి నిద్రపోయింది. నాలోని కళారాధకుడు ఒక్కసారిగా కన్ను విప్పి, నా శరీరంలోని ప్రతి అణువునూ నిద్ర లేపాడు. తొలి యవ్వనంలో నాలో కల్గిన భావ పరంపరలలో, ఆనాటి ఆనందంలో, ఆ విషాదంలో ... వాటన్నింటి మైకంలో మునిగి తేలుతోంది నా మనసు! నే పూనిన పని తప్పుగా నాకేమాత్రం అనిపించడం లేదు! మళ్ళీ అన్నాళ్ళకి అటువంటి రాత్రి ఒక్కటే చాలు! స్వర్గం అన్నది వేరే వున్నదో లేదో, ఆ క్షణంలో ఆ గదిలో, నే స్వర్గాన్నే చూస్తున్నాను!! ఆ అనుభూతి నే మరచిపోలేను!!

నైలాన్ తెరకు అవతలివైపున ఒక కదలిక నన్ను ఆకర్షించింది అటువైపు చూశాను మల్లెపువ్వులాంటి తెల్లని టెరిలిన్ చీర మేలిముసుగులోనున్న ఒక యువతి అటువైపుగానున్న రేడియోగ్రామ్ సవరించి, గదిలోని కాంతిని మరికొంత తగ్గించి, విశాలమైన ఆ కిటికీ ముందర, రంగుల ముగ్గుల్లో ఒక చక్కని భరత నాట్య భంగిమలో కూర్చుంది వైణిక సార్వభౌమ శ్రీ చిట్టిబాబుగారి వీణావాద్యం వీనులవిందుగా వినిపిస్తోంది అతి సున్నితంగా— ఆ రేడియోగ్రామ్ ద్వారా! అది వినిపించే రాగం విషాదమయం ఆ రాగమంటే



విజయవాడవాస్తవ్యులు శ్రీ నిమ్మగడ్డ వెంకటకృష్ణారావుగారి ద్వితీయ కుమార్తె చి. సౌ. దుర్గాభవానీకి దెందులూరువాస్తవ్యులు శ్రీ కొనరాజు శ్రీమన్నారాయణ చౌదరికి మే 23న వివాహం జరిగింది.

నాకు వరమోయిస్తుంది ఆ వెన్నెల కాంతి నాకు వరమిస్తోంది! వళ్ళంతా తెల్ల టెరిలిన్ చీరలో కప్పుకున్న ఆ అందాల భరిణ, రంగు రంగుల వెన్నెల కాంతిలో మునుగుతూ దివినుండి దిగివచ్చిన దేవతా స్వరూపంలా కనిపిస్తోంది. మందారపుష్పంలోని మకరందం త్రాగుతున్న మధుపంలా ఆమెవైపు చూస్తూ మౌనంగా కొన్ని మధురక్షణాలు గడిపాను.

నా వెనుక ఏదో అలజడి! తలుపు తెరుచుకుంది. నే నింతకుముందు చూచిన ఆ వయసు మళ్ళిన వయ్యారి అందమైన పళ్ళెంలో పెట్టి మధువుతెచ్చి, ఆ సోఫా ముందున్న మేజామీద వుంచి వెళ్ళిపోతూంది! వెంటనే నాకు గుర్తుకు వచ్చింది నేనున్నది నా ఊహాలోకాలలో కాదని, ఖరీదయిన ఒక వేశ్య యింట్లోనని!! నా మనస్సు చివుక్కుమంది, అందరి విటులలాగే నన్నూ జమకడుతున్నారని!! నేను వేరని, నా మనసు వేరని వాళ్ళకు తెలిదు. మధువు లేకుండానే మత్తెక్కించే ఆవేశం నాలో దాగివుందనీ అసలైన ఆనందం అనుభవించడానికి మధువు అవసరం లేదనీ వాళ్ళకు తెలియాలని నే నూహించుకోడం పొరపాటు! అయినా ఆ విషయం ఆమెకు చెప్పాలనిపించింది! ఆ యింట అడుగిడిన తర్వాత, మొట్టమొదటి సారిగా నానోట మాట వచ్చింది.

'ఇలా చూడండి! అవి నాకు అనవసరం! తీసికెళ్ళి పోవచ్చు!' అన్నాను ఆమె నుద్దేశించి.

ఆమె నా భావాలను తెలిగ్గా పసిగట్టేసింది. 'నొచ్చుకోకు బాబూ! నీకోసం నీ స్నేహితుడు మాకు పంపిన డబ్బుకు మేము చేయవలసిన కనీసపు సౌకర్యాలలో ఇది ఒకటి! నీకు నచ్చకపోతే పుచ్చుకోకు. నీవు అందరిలాటి వాడివి కాదని తెలిసిగూడా ఈ విషయంలో పొరపాటు చేశాను. రోలా అనుకోకు' అంటూ గోడమీదకు ఒకసారి చెయ్యి పోనిచ్చి, తలుపు తెరుచుకుని అక్కడి నుండి వెళ్ళిపోయింది. గదిలో కాంతి మరింత తగ్గిపోయింది. తలుపు తిరిగి మూసుకుంది. అయోమయంగా కొన్ని క్షణాలు అటువైపే చూచాను. వృత్తిలో వింతనైన పుణ్యం?! తమ ఖాతాదారుల అవసరాలపై వారికి వింత శ్రద్ధ! తమ సేవలోని వివరాలను వింత విశదంగా పరీక్షిస్తున్నారు?! ఆ వ్యక్తిత్వానికి ఆమెకు మనసులోనే జోహారు అర్పించుకున్నాను.

ఎదురుగానున్న గోడ గడియారం అతి సున్నితంగా పదకొండు గంటలు కొట్టింది. కాలం వృధా చేసుకోవద్దని అది నన్ను హెచ్చరిస్తున్నట్లనిపించింది! అవును! నేనా మధుర క్షణాలను వృధా చేసుకోకూడదు!!

ఆ తెరకు — అవతలివైపున — రంగుల వెన్నెలలో — ఆ మేలిముసుగులో ఆమె! — తెరకు ఇవతలివైపున ఆమెకు ఓ అయిదు మీటర్ల దూరంలో గుమ్మం దగ్గర నేను!!

తలుపు గడియ మూశాను.

ఒక్కసారి గదినంతా పరిశీలించాను.

ఆమెతో మాట్లాడాలి. ఒక వార కాంతతో, ఒంటరిగా, రహస్యంగా, మొట్టమొదటిసారిగా మాట్లాడాలి! ఎప్పుడో నే రాసిన కథలలో, అలాటి పరిసరాలలో నా కథానాయకునిచే పలికించేటప్పుడు బహుశా

(62వ పేజీ చూడండి)

## 'సెంటిమెంటల్ పిక్చర్స్ బోర్...'

'సెంటిమెంటల్ పిక్చర్స్ బోర్... దేవదాసులాంటి పాత్రలు నాకు ఇష్టముండదు. నా చురుకుదనాన్ని లైక్ చేస్తాను. అతిశయాలు నాకు ఇష్టం లేదు...' అన్నది కుమారి పి. వి. రమణమ్మ, క్వీన్ మేరీస్ కాలేజీ బి. ఏ. ఫైనల్ (తెలుగు) విద్యార్థిని.

'సినిమాల్లో అల్లరి చిల్లరగా వేసే వేషాలుకూడా నాకు ఇష్టముండదు. శోభన్‌బాబు అంటే నాకు ఇష్టం' అన్నది నటుల గురించి మాట్లాడుతూ.

'హిందీ పిక్చర్లంటే నాకు బాగ యిష్టం. ఈ మధ్య వచ్చిన తెలుగు వాటిల్లో 'పండంటి కాపురం' నచ్చింది' అంది.

తెలుగు హీరోయిన్స్‌లో శారద అంటే బాగా అభిమానం.

హిందీలో జయభాదురి జితేంద్ర అంటే యిష్టం.

కుమారి రమణమ్మ కథలూ అవీ రాస్తుంటుంది. రావికొండ, బీనాదేవి, ద్వివేదుల విశాలాక్షి అభిమాన రచయితలు.

'క్లాసులు ఎగ్గొట్టి ఎప్పుడయినా సినిమాకు వెళ్ళారా...' అనడిగాను.

'ఫ్రెండ్సు బలవంతం చేస్తే వెళ్ళాను' అంది.

'పరీక్షల్లో కూడానా...?' అంటే— 'లేదు. పరీక్షల్లో వెళ్ళను. బుద్ధిగా చదువుకుంటాను' అని సమాధానమిచ్చింది.

కో ఎడ్యుకేషన్‌మీద దురభిప్రాయం లేదట... 'గాఢంగా అంతటి పరిస్థితి ఏర్పడుతుందని నేను అనుకోవడం



పి. వి. రమణమ్మ

లేదు...' అందామె.

ఇంకా పై చదువులు చదవాలని లెక్చరరుగా స్థిరపడాలని రమణమ్మ కోరిక.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం అర్థంలేని ఉద్యమం అంటుంది రమణమ్మ.

...ఈ సందర్భంగా ఏరాపరీక్షలో పాల్గొన్నది! —సిత దాజా.

నేనంత కష్టపడలేదేమో! ‘ఎలా మాట్లాడాలి, ఏలా పిలవాలి?’ అని నాలో నేనే ప్రశ్నించుకున్నాను.

పేరు అడగవచ్చు నేమో?

అవును. సంభాషణ అలా మొదలుపెట్టవచ్చు!

గోడకు వీపును ఆన్చి, నైలాన్‌తెర పైభాగం గుప్పిట్లో పట్టుకుని, ఆమెవైపు తిరిగి అన్నాను. ‘నీ పేరడగవచ్చా!’ అని.

ఆమె మాట్లాడలేదు. ముందు తాను కూర్చున్న భంగిమలో అలాగే కూర్చున్నది.

‘సిగ్గు పడుతున్నావా?’ — ఈ ప్రశ్న అడిగిన తర్వాత జ్ఞాపకం వచ్చింది - వార కాంతలకు సిగ్గేమిటని! నా ప్రశ్నకు నేనే సిగ్గుపడ్డాను.

ఆమె సమాధాన మివ్వలేదు.

‘మాటలు రావా?’ తియ్యగా అడిగాను కాలి బొటనవ్రేలితో తివాచీమీద రాస్తూ.

ఆమె, క్రిందకువాల్చిన తన ముఖం పైకెత్తలేదు. మేలిముసుగు సవరించను గూడా లేదు!

‘ఊహూఁ! ఇంత కళాత్మకంగా, నా అభిరుచులకు తగ్గట్టుగా ఇన్ని ఏర్పాట్లు చేసిన నీకు, మాటలురావని నేననుకోలేను. చెప్పవా? తియ్యగా నీ పేరు చెప్పవా?’ బ్రతిమాలుతూ అడిగాను.

రేడియోగ్రామ్‌లో ప్లేటు మారింది. టిమ్. టిన్. గోపాలకృష్ణన్‌గారి వాయులీన వాద్యం హిందోళ రాగాలాపన జరుపుతోంది. అతిమధురంగా!

‘ఈ రాగమంటే నాకెంతో యిష్టం! నీకూ యిష్టమేనా?’ అన్నాను గోముగా!

ఔనన్నట్టు తలమాత్రం వంకించింది.

కాని ఆమె మౌనవ్రతం నన్ను కలవర పెడుతోంది.

‘ఈ వృత్తిలో ఏమైనా కొన్ని లాంఛనా లున్నాయా? అవి నాకు తెలియడంలేదా?! మొరటుగా తెరతొలగించుకుని, జబ్బ పట్టుకుని మంచంమీద కూర్చోపెట్టి మాట్లాడిస్తే గాని మాట్లాడే అలవాటు ఈమెకు లేదా?’ అని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను.

ఆ సుందరం కూడా ఆ విషయంలో నాకేమీ చెప్పలేదే?!

పోనీ, ఆ విషయం ఆమెతో అంటేనో?!

‘నీ పేరేమిటో నాకు తెలియగూడదని నీ ఉద్దేశ్యమైతే, ఆ విషయం పై నిన్ను

# ఒక పౌర్ణమి రాత్రి

(11వ పేజీ తరువాయి)

మాట్లాడించను. కాని నీతో మాట్లాడడానికి నీకో పేరుండాలిగనుక నాకు వచ్చిన ఒకానొక కథానాయిక పేరుతోనే నిన్ను పిలుస్తాను. ‘వనితా’ అని పిలుస్తాను. నీకు ఇష్టమేనా?’ అన్నాను. రంగు టద్దాల కిటికీవైపు చూస్తూ!

సమ్మతి వ్యక్తపరచినట్టు తల వూపింది ఆమె.

‘చూడు వనితా! ఇలా మీవంటివాళ్ళ ఇంటికి రావడం ఇదే నాకు మొదటిసారి! నిన్ను మాట్లాడించడానికి నే చెయ్యవలసిందేమైనా ఉంటే, ఆ లాంఛనాలని వివరించు.’ అంటూ బ్రతిమాలుకున్నాను.

ఆమె ఇంకా మౌనంగనే ఉండిపోయింది!

కలవరంతోపాటు ఒక విధమైన ఆవేశం, విషాదం, నా మనసునిండా అలుముకున్నాయి.

చేతులు రెండూ కట్టుకుని, సీలింగ్ వైపు చూస్తూ అన్నాను.

‘వనితా! ఇది నా జీవితంలో పరీక్షా సమయం! కలవరంతో అలసిపోయిన నా హృదయం నీ మౌనంతో మరింత కలవర పడుతోంది. చల్లని వెన్నెలలో తెల్లని టెరిలిన్ చీర మేలిముసుగులో వంటరిగా తన ప్రియుడికోసం నిరీక్షించే సుందరాంగులను నా కథల్లోనూ, కవితల్లోనూ ఊహించుకోడం తప్ప, కంటితో ప్రత్యక్షంగా ఇంతవరకూ చూడలేదు! నా హృదయంలో ఎక్కడో మారుమూలన దాగివున్న తృప్తి చెందని కోరికను నా పాత్రలచేత పలికించడం తప్ప, రహస్యంగా నేను నిప్పి నీవంటివారితో ఇంతవరకూ విప్పడూ చెప్పుకోలేదు. కడలిలోని కెరటాలలా అనుక్షణం నా మనసులో పొంగే భావాలనీ, విషాదాలనీ, ఏకాంతంగా నీ వంటి మగువ వద్ద చెప్పి తృప్తిచెందాలనీ, నా హృదయ భారం తగ్గించుకోవాలనీ, నివురుగప్పిన నిప్పులా నా గుండెల్లో రగుల్కొనే బాధను శాశ్వతంగా చల్లార్చాలనీ ఇన్ని మెట్లెక్కి, ఇంత దూరం వచ్చాను. వనితల రక్త మాంసాలతో వాణిజ్యం నడిపే వ్యక్తిగా నన్ను జమకట్టవద్దని ప్రాధేయపడుతున్నాను!’

ఒక్కసారి నిట్టూర్పు విడిచి ఆమె వైపు చూశాను. నా మాటలు ఆమెలో చలనం కలిగించాయి. ఆమె అప్పటినుండి లేచి రేడియోగ్రామ్ ఆపుచేసి, తిరిగివచ్చి, తెరకు అవతలివైపు నాకు దగ్గరగా కూర్చుంది. అసంకల్పితంగా నేనూ కూర్చున్నాను; ఆ మెత్తని తివాచీ మీద. తెర క్రిందనుండి ఆమె చేతిని నా కందించింది. మృదువుగా నున్న ఆమె చేతిని నా చేతుల్లోకి తీసుకున్నాను. నాలో ఆవేశం పరాకాష్ట నందుకుంది. కళ్ళు మూసుకుని శూన్యంలోకి చూస్తూ అన్నాను.

‘నా వ్యక్తిత్వాన్ని ఇప్పటికైనా నువ్వు అర్థం చేసుకున్నావని తలుస్తాను వనితా! ఈ ఆప్యాయతకోసమే, ఈ లాలనకోసమే ఇన్నేళ్ళుగా, ఇన్నాళ్ళుగా మథనపడ్డాను. ఇలాంటి అనుభూతి, ఈ స్థాయి ఆనందం, నా జీవితంలో అనుభవించి, సరిగ్గా పదేళ్ళయింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోనే గడిపిన ఆఖరి రోజులవి! ఆ తొలియవ్వనంలో, ఆమె స్నేహంలో పొందిన ఆనందంలో, ఎన్నో కథలూ, గేయాలూ రాశాను. నా కథలకు బహుమతులు వచ్చాయి. నా గేయాలు ప్రశంసలందుకున్నాయి. మా స్నేహం యొక్క సారాంశం ఆ కథలుగానే, ఆ గేయాలుగనే మిగిలిపోయింది. ఆ రోజు కూడా, ఇలాగే మృదువైన ఆమె చేతిని నా చేతిలోకి తీసుకుని ముచ్చటగా ముద్దెట్టుకుని, మా యిద్దరి ప్రేమ పవిత్రబంధంగా మారాలనీ, మేమిద్దరం వివాహం చేసికోవాలనీ నా కోరిక వెలిబుచ్చాను. ఆ తరువాత మా యిద్దరిమధ్యా కొన్ని మాటలు జరిగాయి. ఆ మాటలు మొగటు మా చేతులను విడదీశాయి. తరవాత మా మనసులను కూడా విడదీశాయి. ప్రేమించడం అనేది కేవలం పెళ్ళిచేసుకునేందుకు కాదనీ, ప్రేమ అనేది యవ్వనదశలో సాధారణంగా అందరూ చేసేపనే అనీ, దానికంత పవిత్రతను ఆపాదించడం అనవసరమనీ, పాశ్చాత్య నాగరికతనుచూసి మనం నేర్చుకోవలసిన విషయాలు చాలావున్నాయనీ, మొట్టమొదటిసారిగా ఆమె మనోభావాన్ని వ్యక్తపరచింది. మా చేతులు చాలాసార్లు కలుసుకున్నా, మా కళ్ళెన్నోసార్లు మాట్లాడుకున్నా, మా పెదవులనేకమార్లు రహస్యాలు చెప్పుకున్నా ఆమెట్లు తన పాతివ్రత్యాన్ని భంగపరిచేవిగా

లాను తలచలేదండి. అంతే, ఆనాటితోనే ఆమె నా జీవితంలోనుంచి జారుకుంది. పై మెరుగులు చూచి భ్రమపడి పోయాననీ, తొందరపడి ఆమెపై ఆశలు పెంచుకున్నాననీ, ఆమె కోరుకున్నది పాలరాతిలా, పచ్చని దబ్బపండులా వున్న నా శరీరాన్నే కాని, నా మనసునుగాదనీ అంతవరకూ నేను తెలుసుకోలేక పోయాననీ నన్ను నేనే నిందించుకున్నాను. భగ్నప్రేమికుణ్ణయి పిచ్చివాడిలా తిరిగాను కొన్నాళ్ళు.

'ఆ తరువాత నాకు ఉద్యోగం వచ్చింది. వివాహం జరిగింది లాంఛనంగా. పిల్లలు కూడా పుట్టుకొచ్చారు. వరసగా నలుగురు. కాని నా రచనా జీవితం ఆనాటితోనే అయిపోయింది. యాంత్రికంగా జీవితం సాగిస్తున్నప్పుడు ఏదో ఒక సమయంలో ఆ మధురక్షణాలు గుర్తుకు రాక మానవు! కాని ఆ విషాదాన్ని ఎలా వ్యక్తపరుచుకోడం? ఆ భారాన్ని ఎలా తీర్చుకోవడం?! నా బాధను ఎవరితో పంచుకోవడం?'

మృదువుగా తన చేతిని విడిలించుకొంది ఆమె. ఆ కదలిక తిరిగి నన్ను లోకంలోకి తీసుకువచ్చింది. తెరలో నుండి ఆమెవైపు చూచాను. కళ్ళలో నుండి చెక్కిళ్ళపైరాలిన రెండు నీటి బిందువులను ఆ చేతితో తుడుచుకుని, తన చేతిని మళ్ళా నా కందించింది నాలో ఆవేశం హెచ్చుస్థాయిలో విహరించింది

ఆమె చేతిని నా హృదయానికి హత్తుకున్నాను.

'నేను నిజంగా ధన్యుణ్ణి నవితా! న కథను విని, నాతోపాటు ఏడ్చేవాళ్ళు అసలీ ప్రపంచంలోనే ఎవ్వరూ ఉండరని ఇన్నేళ్ళు దిగులు చెందాను. నా విషాద గా కనీసం ఒక్క వనిత కళ్ళల్లోనైనా ఒక్క నీటిబొట్టునైనా రాల్చగల్గితే, అదే నాకు పదివేలు! యవ్వనాని కొత్తగా అర్థం తెలిసే ఆ రోజుల్లో మనసు ఆరాధించే మగువచెంత గడిపిన ఆ మధురక్షణాలు నాకేగాదు ఎవ్వరికైనా నిజే మరపురాని ఘట్టాలు! అలా పెరిగిన అనుబంధం వివాహబంధంగా మారాల ఆమెను నేనారాధించాను. ఆమె దృక్పధాన్ని అర్థం చేసుకోలేక భగ్నప్రేమికుణ్ణయాను. ప్రపంచానికి ఈ విషయాలేవీ తెలియవు.

అనాడన్ని కథలు రాసేవాణ్ణి ఈ నాడెందుకు రాయడం లేదని కనిపించినప్పుడల్లా అడుగుతుంటారు స్నేహితులందరూ? ఆవేశంరాదని చెప్తే వినరు నా మనోవేదన అర్థం చేసుకోలేరు. తిరిగి నా నుండి అనాటి కమ్మని కవిత్వాన్ని బయటకు పలికిద్దామని నా పాత స్నేహితులంతా చేసిన ప్రయత్న ఫలమే మన ఈ నాటి ఈ కలయిక. ఎంత అర్థించినా వినక నన్నీ పనికి ఒప్పించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ, మనసులోని బాధను శాశ్వతంగా మరచిపోవాలనీ, నేనీ పనికి పూనుకోడానికిన్ని షరతులు పెట్టాను. సంగీతమంటే యిష్టమున్న యువతి కావాలన్నాను. నాట్యం చేతనయిన మగువ కావాలన్నాను. నా వయస్సు కంటె కొంచెం తక్కువ వయసు గల మదవతి కావాలన్నాను. అన్నింటి కంటె మించి, మంచి మనసుగల ఆడది కావాలన్నాను'

నా ఆవేశంలో నుండి తేరుకునే సరికి ఆమె చేతులు నా చేతుల్లో లేవని గ్రహించాను. మసకగా మాత్రం ఆమె కనిపిస్తోంది మోకాళ్ళపై కళ్ళు తుడుచుకుంటూ!

చెప్పలేని తృప్తి ఏదో నా మనసుని తేలికపరిచింది: నా హృదయం భారం పూర్తిగా తగ్గిపోయింది. కృతజ్ఞతా పూర్వకంగా ఆమెకు చెప్పాను. 'నవితా, నన్ను క్షమించు! ఎంతో ఆహ్లాదకరంగా గడవవలసిన ఈ సమయాన్ని ఇలా విషాదమయం చేశాను. కాని నా వరకూ ఇది నిజం — విషాదంలోనే ఆనందముందని పిస్తుంది. నే పిచ్చిగా వాగుతున్నాననీ, సోది చెప్పి విసిగిస్తున్నాననీ, నువ్వు నన్ను పరిహసిస్తావనుకున్నాను. నా విషాదంలో పాలు పంచుకుంటూ నా హృదయ భారం తగ్గించిన నీకెంతైనా ధన్యవాదాలు. ఒకరి విషాదాన్ని అర్థం చేసుకోడం అందరికీ చేతనైన పనిగాదు. చేసేది ఎంతో చెడ్డపని అయినా, నీ దగ్గరకు రావడం నా అదృష్టం. నే వచ్చింది కేవలం శారీరక సుఖం కోసం గాదనీ, మనసు విప్పి మాట్లాడడానికనీ నీవిపాటికి తెలుసుకునే ఉంటావు. మనోవేదనతో క్రుంగి కృశిస్తున్న నగరికి మీ మందిరాలలో శాంతి కల్గిస్తారనీ, గాయపడిన హృదయాలకు కట్టు కట్టి గాయాలు మాన్పే శక్తి మీలో వుందని నాకు తెలుసు యుద్ధాలకు వెళ్ళిన మహావీరుల ఆవేశం వెనుక పతితలైన మీ వంటి వనితలెందరో ఉండి వున్నారనీ నాకే



జూన్ 15వ తేదీన షష్టిపూర్తి జరుపుకున్న శ్రీ తిరుమల రామచంద్ర, శ్రీమతి అనంతలక్ష్మి

# ఒక పౌర్ణమి రాత్రి

(ప్రో)త్సాహంతోనే ఆ వీరులు యుద్ధాలు జయించగలిగారనీ కూడా నాకు తెలుసు. అయినా మీ వృత్తిపై నాకు పరమ అసహ్యం! మనసు విప్పి మాట్లాడే మగవాళ్లు మీలో అసలుండరని ఇటువంటి రాత్రి గడిపిన నా స్నేహితులు ప్రోత్సహించినా, ఇవ్వాళ్టి కాదన్నాను! ఇప్పుడనిపిస్తోంది నా స్నేహితులు నన్ను మోసం చెయ్యలేదని — నీకు నిజంగానే మనసుంది!!'

ఆమెకు మరి కొంచెం దగ్గరగా జరిగాను. తెర తొలగించి ఆమెను నావైపు తిప్పుకున్నాను. ఆప్యాయంగా ఆమె చేతిని పట్టుకుని నిలబడ్డాను. ఆమె కూడా లేచింది. మౌనంగా ఆమెను మంచం వద్దకు నడిపించాను. పరుపుపై కూర్చుని ఆమెను కూడా ప్రక్కనే కూర్చుండపెట్టుకున్నాను. ఆమె కళ్ళల్లోకి చూద్దామని మేలి ముసుగు తొలగించబోయాను. ఆమె కన్నీటి ధారలతో నా చేయి తడిపింది. ఆశ్చర్యంతో చేతిని వెనక్కి లాక్కున్నాను. ఆమె వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఒక్కసారిగా లేచి నించున్నాను. ఆమె ఏడుపు నాపై సానుభూతి ప్రకటించడం వల్ల మాత్రమే కాదని అనిపించింది. జాలిగా అడిగాను. 'నీ శరీరంతో వ్యాపారం చేయడానికి నే రాలేదని నే ముందే చెప్పాను. నీవంటి వాళ్ళతో గడపడం ఇదే నాకు మొదటిసారి. ఏ కారణంగానైనా నీకిది బాధగా ఉంటే చెప్పు—ఇందులో బలవంతం లేదు!'

ఆమె అక్కడ నిలబడలేక పోయింది. తెరచాటుకు పోయి రోదిస్తోంది. నా ఆవేశం చల్లారిపోయింది.

'డబ్బు పుచ్చుకుని మోసం చేశావని నేనసలు అనుకోను. చెప్పు వనితా! నిజం చెప్పు!' బ్రతిమాలుతూ ఆమె దగ్గరకు వెళ్ళాను.

మొట్టమొదటిసారిగా ఆమె నోరు విప్పి, గద్గద కంఠంతో చెప్పింది. 'మీలాంటి మనసు గలిగిన మనిషి ఇక్కడికి రావడం ఇదే మొదటిసారి! మనసున్న మగవారు గనుక, మా వృత్తిలోని కష్టసుఖాలు ఊహించుకోగలిగే మనిషి గనుక, మీ దగ్గర చనువు తీసుకొని చెపుతున్నాను. ఈ గది బయట నా జీవితం గురించి చెప్తే మీరు కంట తడి పెట్టకుండా ఉండలేరు. నేను గాఢంగా ప్రేమించే నా అందాలపాప, మూడు నెలల పసిగుడ్డు వింతో జ్వరంతో నిన్నటి నుండి బాధపడుతోంది. దాని ఒళ్లు కాలిపోతోంది. ఎన్ని మందులిచ్చినా ఇంకా అలాగే వుంది. బలవంతంగా దాన్ని విడిచిపెట్టి వచ్చాను. ఇలా నే రాకపోతే నా సంపాదనకు నష్టం వస్తుంది. నా ఉద్యోగం ఊడిపోతుంది. నా జీవితం నరకమైపోతుంది. అందుకే వచ్చాను; కాని కరుణ గల మీ వద్ద ఈ సత్యం దాచలేక పోయాను. ఇప్పుడు మీకే సుఖమూ ఇవ్వలేను. క్షమించి నన్ను వదిలి పెట్టండి, వెళ్ళి పోనీయండి.' ముఖం తెరలో దాచుకుని రోదించింది.

అయోమయంగా ఒక్క నిముషం పాటు ఆమెవైపూ ఆ గదిలోని వస్తువుల వైపూ చూచాను. నా శరీరం నిండా తేళ్ళూ పాములూ పాకినట్లయింది. ఒక్క నిట్టూర్పు విడిచి గది బయటకు వచ్చాను. ఆ వయసు మళ్ళిన వయ్యారి కోసం చూడకుండానే గబగబా మేడమెట్లు దిగేశాను.

* * *

నాలు రోజుల తర్వాత, యాంత్రికంగా ఆఫీసులో పని చేసుకుంటున్న నా మేజామీద ఒక ఉత్తరం పడింది. కవరు చించుకుని కంగారుగా చదివాను.

'పూజ్యులైన మోహన్ గారికి మీ వనిత నమస్కరించి వ్రాయునది—పదేళ్ళ క్రిందట ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిసరాలలో మనం గడిపిన ఆ కొద్ది నెలల కాలాన్ని మీరింకా మననం చేసుకుంటూండడం నా అదృష్టం. పవిత్రమైన మీ భావాలలోని అర్థాలు తెలియక, మీ స్నేహాన్ని పోగొట్టుకొని, చూచిన మగవాళ్ళనందర్నీ పిచ్చిగా ప్రేమిస్తూ, చుక్కానిలేని పడవలా జీవితం సాగించి, మోసపోయి, పతితనై ఈనాడీ జీవితం సాగిస్తున్నాను. 'ఒకే భార్య — ఒకే భర్త' అనే సిద్ధాంతం ఒక్కటే మన సంస్కృతినీ, మన సంఘాన్నీ కాపాడగలదని—ఈ సిద్ధాంతాన్ని పాటిస్తూ ఉన్న మీకంటె, దాన్ని వ్యతిరేకించిన నేను తెలుసుకోగలిగానని రాస్తే మీరు తప్పక సంతోషిస్తారు. ఆ చట్టానికి బద్ధులై మీకులా బ్రతికేవారు ఈ రోజుల్లో చాలా అరుదు. అందుకనే, నిష్కళంకమైన మీ జీవితానికి మచ్చ కలుగకూడదనే, చివరి ఘడియల్లో, మొన్నరాత్రి అలా ప్రవర్తించాను. ఎంతో పవిత్రమైన భావాలుగల మీ వంటి వారికి అప్పటికే పాతివ్రత్యం పోగొట్టుకొన్న నేను భార్యగా ఉండకూడదని ఆనాడు మీ స్నేహానికి కావాలనే దూరమయ్యాను. మీ మంచి నియమానికి భంగం కలగకూడదని మొన్నరాత్రి అలా నటించాను. మీ వంటి వారు మన సంఘంలో నూటికొకళ్ళైనా ఇంకా ఉండడం ఎంతేనా అవసరం. మొన్న రాత్రి మీరు గడిపిన కొద్ది క్షణాలలోనూ ఆనాడు మనం గడిపిన మంచిరోజులు గుర్తుకు వచ్చాయి. మీపై మళ్ళీ కోంక గలిగినా, మీ కోరిక తీర్చాలనే ఆశ నన్ను రేకెత్తించినా మీ ఆత్మని, శరీరాన్ని కలుషితం చేయకూడదని ఆఖరి సమయంలో చిన్న అబద్ధమాడేను. నిజానికి నాకు పిల్లా పాపలు లేరు!

మొన్నరాత్రి మీరు రాబోతున్నారని ముందుగా నాకు తెలిసినప్పుడు మొదట చాలా ఆశ్చర్యపడ్డాను. మీ రీపనికి ఇష్టపడ్డారా అని. తరువాత చాలా భయపడ్డాను. మళ్ళీ మీకు నా ముఖం ఎలా చూపించాలా అని. నన్ను పన్నుగా ప్రేమించిన మీతో ఇంతవరకూ నేననుభవించిన కష్టాలు చెప్పుకుని వాపోవాలనీ, నాకు నచ్చిన విధంగా ఒక్కరాత్రి గడపాలనీ కూడా అనిపించింది. కాని ఆఖరికి నిర్ణయించుకున్నాను. మీ నియమాన్ని భంగపరచకూడదనీ, మీకు నా ముఖం చూపకూడదనీ.

కవితల్లడానికీ, కథలు రాయడానికే ఆవేశం రావాలనీ, ఆనందం కావాలనీ, ఇలాటి పనులు మరెప్పుడూ మీరు చేయకూడదని అర్థిస్తూ, మీ శ్రేయస్సు కోరే— మీ వనిత.' ●

**Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press: 6 & 9, Thambu Chetty Street, Madras-1 and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3.**
**Editor : S. Radhakrishna.**